**Bible Stories for Children to Read and Color**

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 5- దేవాలయములో యేసు

(JESUS IN THE TEMPLE)



సమర్పించినవారు

# 5- దేవాలయములో యేసు (JESUS IN THE TEMPLE)

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి Bible Stories for Children to Read and Color



# <u>*5- దేవాలయములో యేసు* (JESUS IN THE TEMPLE)</u>

*లూకా 2:41-52*

యేసు పండ్రెండు సంవత్సరముల వయస్సులో ఉన్నప్పుడు యేసేపు మరియలతో కలసి పస్కా పండుగకు వెళ్ళెను. ఈ పండుగ నజరేతుకు చాలా మైళ్ళ దూరములో ఉన్న యెరూషలేములో ఎప్పుడు జరుగును. దేవుని వాక్యమును వినుటకు మరియు నేర్చుకొనుటకు యేసు దేవాలయమునకు వెళ్ళెడివాడు. యేసు దేవుని గొర్రెపిల్లగా సకల మానవుల పాపమును తీసివేయుటకు వచ్చుటను ఈ పస్కా పండుగ తెలుపుచున్నది. యేసు దేవాలయములో బోధకులతో దేవుని గురించి మరియు పరలోకముగురించి మాట్లాడుచు తీరికలేకుండా గడుపుచుండెను. ఆయన వారిని ప్రశ్నలు అడుగుచూ మరియు ఆ ప్రశ్నలకు సమాధానములు చెప్పుచుండెను. యేసు బాలునికి ఉన్న గొప్ప పాండిత్యమును చూచి ఇది ఆయనకు ఎలా వచ్చిందని ఆ బోధకులు ఆశ్చర్యపడిరి.

యేసు దేవాలయములో ఉన్నప్పుడు యోసేపు మరియలు ఆయనను విడిచి తమ ఇంటికి తిరుగు ప్రయాణమైరి. తమ బంధువులతోగాని స్నేహితులతో గాని యేసు ఉన్నాడని వారు తలంచిరి, గాని వారు ఆయనను వారిలో కనుగొనలేక పోయిరి. అందువలన వారు ఆయన కొరకు వెనుకకు తిరిగి వెళ్ళిరి. వారు ఆయనను దేవాలయములో కనుగొనిరి. తమతో నీవెందుకు రాలేదని మరియ యేసును అడిగెను. దేవుడు తన తండ్రియని, తాను తన తండ్రి పనిమీద ఉన్నాని యేసు మరియతో చెప్పెను. యేసు తన తల్లియైన మరియను ఎదురించక తన తల్లికి విధేయుడై మంచి బాలుని వలే వారితో కలసి తిరిగి తన ఇంటికి వెళ్ళెను.

ప్రార్థన

ప్రియమైన యేసు, మేము మీ మార్గములలో నడచుచు, మా తల్లితండ్రులకు విధేయులగునట్లు నేర్పించుము. మేమెప్పుడైనా తప్పుచేసినప్పుడు మమ్ము్మను క్షమించి మీకు ఇష్టమైన మంచి మార్గములో మమ్ము్మను తిరిగి ఉంచుము. యేసునామమున ప్రార్థించుచున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

లూకా 11:28

యేసుచెప్పెను- ''దేవుని వాక్యమును విని దానిని గైకొనువారు మరి ధన్యులు.''

# చిన్న కుందేలు



సామెతల గ్రంథములో చిన్న కుందేలును గురించి చెప్పబడినది. ఇవి బలహీనమైన జీవులైనప్పటికిని పేటు సందులలో తమ నివాసములను ఏర్పరచుకొనును.

ఈ విధముగా యేసుబాలుడు కూడా చిన్న కుందేలు మాదిరిగా : బలహీనమైన మానవునిగా ఉన్నప్పటికిని పరలోకములో సింహాసనమును ఆయన నివాసముగా కలిగి యున్నాడు.



**కీర్తనలు 122:1**

“మనం యెహోవా ఆలయానికి వెళ్దాం” అని ప్రజలు నాతో చెప్పినప్పుడు నేను చాలా సంతోషించాను.



Translated by CLCI Bible College - Nidubrolu